ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

గురువారం | 01 అక్టోబరు , 2026 | పేజీలు : 7





## సిఇసి జ్ఞానేశ్‌కుమార్‌ను తొలగించాలి


వివరాలు మెయిన్‌లో


# క్రీడా ఎంపికల్లో మట్టిలో మాణిక్యాలకు చోటేదీ?




**డబ్బు..పలుకుబడే అర్హతగా మారిందా**

**ఎస్‌జీఎఫ్ క్రికెట్ సెలక్షన్లపై వెల్లువెత్తుతున్న ఆరోపణలు**

**ప్రతిభను పక్కనపెట్టి ఇష్టారాజ్యంగా ఎంపికలు చేస్తున్నారంటూ క్రీడాకారుల ఆవేదన**

**ప్రజాపక్షం/నల్లగొండ** : క్రీడల్లో ప్రతిభకు పెద్దపీట వేయాల్సిన చోట డబ్బు,పలుకుబడికి ప్రాధాన్యం లభిస్తే మట్టిలో మాణిక్యాలుగా ఉన్న క్రీడాకారుల పరిస్థితి ఏమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.క్రీడలు కేవలం ఉల్లాసం కోసం మాత్రమే కాదు..విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే వేదిక కూడాఅలాంటి క్రీడా ఎంపికల్లో ప్రతిభే ప్రామాణికంగా ఉండాలి.డబ్బు,పలుకుబడి,పరిచయాలు కాదు.. మైదానంలో చూపిన ప్రతిభకే చోటు దక్కేలా వ్యవస్థ పనిచేయాల నే డిమాండ్ ఇప్పుడు బలంగా వినిపిస్తోంది. నల్లగొండ జి ల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ జిల్లా స్థాయి క్రికెట్ జట్టు ఎంపికలపై పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.సెలక్షన్ల ప్రక్రియ పారదర్శకంగా జరగలేదని,కొద్దిమందికే సమాచారం అందించి ఎంపిక లు నిర్వహించారని పలువురు క్రీడాకారులు ఆరోపిస్తున్నారు.

**ఏళ్ల తరబడి వారికే అవకాశాలా:**

క్రీడల్లో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు జిల్లా, రాష్ట్ర స్థాయిలో అవకాశాలు లభించడం ద్వారా భవిష్యత్తులో విద్య,ఉద్యోగ రంగాల్లోనూ ప్రయోజనాలు పొందే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా క్రీడా ధ్రువపత్రాలు విద్యార్థుల ఉన్నత విద్య,వివిధ ఉద్యోగ అవకాశాల్లో ఉపయోగపడుతున్న నేపథ్యంలో సెలక్షన్లు ప్రతి క్రీడాకారుడి భవిష్యత్తుతో ముడిపడి ఉన్న అంశంగా మారాయి.అయితే కొంత మంది క్రీడాకారులు, తల్లిదండ్రులు చేస్తున్న ఆరోపణల ప్రకారం. ఏళ్ల తరబడి ఒకే వర్గానికి చెందిన లేదా పలుకుబడి ఉన్న కుటుంబాల పిల్లలకే అవకాశాలు లభిస్తున్నాయ నే విమర్శలు వినిపిస్తున్నాయి.ప్రతిభ ఉన్నప్పటికీ సరైన అవకాశం దక్కడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**గతేడాది 300 మంది..ఈసారి 28 మందితోనే**

గత ఏడాది సుమారు 300 మంది క్రీడాకారులు సెలక్షన్లలో పాల్గొన్నట్లు క్రీడా వర్గాలు చెబుతున్నాయి.కానీ ఈసారి కేవలం 8 మంది బాలికలు, 20 మంది బాలురతో కలిపి 28 మందితోనే ఎంపిక ప్రక్రియ నిర్వహించడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.జిల్లా స్థాయి జట్టు ఎంపికలకు ఇంత తక్కువ సంఖ్యలో క్రీడాకారులను మాత్రమే ఎలా పిలిచారు.మిగిలిన క్రీడాకారులకు సమాచారం ఎందుకు అందలేదు ఎంపికలకు సంబంధించిన నోటిఫికేషన్ లేదా అధికారిక సమాచారం ఎక్కడ ప్రకటించారు? అనే ప్రశ్నలకు అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని క్రీడాకారులు కోరుతున్నారు.

**సెలక్షన్లా.. ముందస్తు ఎంపికలా**

సెలక్షన్లకు సంబంధించిన సమాచారం అధికారిక వాట్సాప్ గ్రూపులు, పాఠశాలలు,కళాశాలలు లేదా సంబంధిత క్రీడా వేదికల ద్వారా విస్తృతంగా తెలియజేయలేదని పలువురు ఆరోపిస్తున్నారు.దీంతో ప్రతిభ ఉన్న అనేక మంది క్రీడాకారులు సెలక్షన్లకు హాజరయ్యే అవకాశం కోల్పోయారని చెబుతున్నారు.అర్హత ఉన్న ప్రతి క్రీడాకారుడికి అవకాశం కల్పించి,వారి ఆటతీరు ఆధారంగా ఎంపిక చేయాల్సిన ప్రక్రియ కొంతమందికే పరిమితమైందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**డబ్బులు ఇస్తే సెలక్షన్...ఆరోపణలపై స్పష్టత ఏది**

సెలక్షన్లలో డబ్బు,పలుకుబడి ప్రభావం చూపుతున్నాయంటూ కొందరు క్రీడాకారులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ప్రతిభ ఉన్నా అవకాశం రావడం లేదు.. డబ్బులు, పలుకుబడి ఉన్నవారికే ప్రాధాన్యం ఇస్తున్నారు అంటూ కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అయితే డబ్బుల వసూళ్లు లేదా అక్రమ ఎంపికలపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి అధికారికంగా నిర్ధారణ కాలేదు.ఈ నేపథ్యంలో ఆరోపణలు నిజమా..కాదా..అన్నది తేల్చేందుకు సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఉందని క్రీడాకారులు కోరుతున్నారు.

**అబ్జర్వర్ల పాత్రపైనా ప్రశ్నలు**

జిల్లా స్థాయి క్రీడా జట్టు ఎంపికలు నిబంధనల ప్రకారం, నిష్పక్షపాతంగా జరగాల్సి ఉండగా.. ఎంపిక ప్రక్రియలో అబ్జర్వర్లు, సంబంధిత బాధ్యులు వ్యవహరించిన తీరుపైనా విమర్శలు వస్తున్నాయి. క్రీడాకారుల ఆటతీరును శా) యంగా, పారదర్శకంగా అంచనా వేశారా..ఎంపికకు ఏ ప్రమాణాలు పాటించారు...మార్కులు లేదా పనితీరు ఆధారంగా ఎంపిక జాబితాను రూపొందించారా..అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎస్‌జీఎఫ్ క్రికెట్ సెలక్షన్లకు సంబంధించి అధికారులు పూర్తి వివరాలను బహిర్గతం చేయాలని క్రీడాకారులు డిమాండ్ చేస్తున్నారు.

# నాంపల్లి సర్కారు దవాఖానలో వైద్యం కరువు

**ప్రజాపక్షం/నాంపల్లి:** ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించాల్సిన స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు కుంటుపడ్డాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.వైద్యులు,స్టాఫ్ నర్సుల కొరతతో ఆసుపత్రికి వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పేద,సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన ప్రభుత్వ వైద్యం సిబ్బంది కొరతతో ప్రశ్నార్థకంగా మారిందని వారు అంటున్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రతిరోజూ రోగులు, గర్భిణులు,వృద్ధులు,చిన్నారులు వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వస్తుంటారు. అయితే అవసరానికి సరిపడా వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో ఓపీ సేవలు ఆశించిన స్థాయిలో సాగడం లేదని రోగులు చెబుతున్నారు. వైద్యుడి కోసం వేచి చూసే పరిస్థితి ఏర్పడుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వచ్చే రోగులకు తక్షణ వైద్య సేవలు అందించేందుకు అవసరమైన సిబ్బంది అందుబాటులో ఉండటం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో పరిస్థితి మరింత ఇబ్బందికరంగా ఉంటోందని స్థానికులు చెబుతున్నారు.ప్రాథమిక చికిత్స కోసం కూడా ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని అంటున్నారు.వైద్య సిబ్బంది కొరతకు తోడు ఆసుపత్రిలో మౌలిక వసతుల సమస్యలు కూడా రోగులను వేధిస్తున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ తదితర సౌకర్యాలను మెరుగుపర్చాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్యం అందకపోవడంతో ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోందని, దీంతో పేద కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతోందని



ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఖాళీలను భర్తీ చేసి వైద్య సేవలను మెరుగుపర్చాలి**

ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న వైద్యులు,స్టాఫ్ నర్సుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఆసుపత్రిలో అవసరమైన మందులు,మౌలిక వసతులు,పారిశుధ్య సౌకర్యాలను మెరుగుపర్చాలని కోరుతున్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు ఆసుపత్రిని పరిశీలించి,సమస్యలను తక్షణమే పరిష్కరించి ప్రజలకు పూర్తిస్థాయి వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# చదువుతోపాటు క్రీడలలో రాణించాలి

## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**ప్రజాపక్షం/మోటకొండూర్** : విద్యార్థులు చదువులతోపాటు క్రీడలలో రాణించాలని, క్రీడలు మానసిక ఉల్లాసానికి పునాది అవుతుందని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆయన బుధవారం మోటకొండూరు మండలంలోని మాటూర్లో తుమ్మల ప్రసూనా రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 70వ ఎస్‌జిఎఫ్ క్రీడలను మాటూరు సర్పంచ్ జన్నే సిద్ధులు,ఎన్ ఆర్ ఐ తుమ్మల కీర్తి వర్ధన్ రెడ్డి లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, సమయపాలన, జట్టు స్ఫూర్తి, ఓటమిని స్వీకరించే ధైర్యం వంటి విలువలను పెంపొందిస్తాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఎస్‌జిఎఫ్ పోటీలు గొప్ప వేదికగా నిలుస్తున్నా యని పేర్కొన్నారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయస్థాయిల్లోనూ సత్తా చాటి యాదాద్రి భువనగిరి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమం లో జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి, మండల విద్యాశాఖ అధికారి కేతిరెడ్డి రఘురాం రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుణి రఘునాథ రాజు పాల్గొన్నారు.





## ఎంఎల్‌సి హెల్ప్‌లైన్ ప్రారంభం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికల ఆన్‌లైన్ ఓటర్ నమోదు కార్యక్రమాన్ని బుధవారం పిఆర్‌టియు జిల్లా కార్యాలయంలో ఎంఎల్‌సి పింగిలి శ్రీపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ల పట్ల అందరూ ఇట్టి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. పిఆర్‌టియు ఆధ్వర్యంలో అన్ని మండలాల్లో కూడా ఇట్టి హెల్ప్‌లైన్‌లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పిఆర్‌టియు అధ్యక్షులు తంగెళ్ల జితేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తీగల నరేష్, రాష్ట్ర ఆడిట్ కమిటి చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర క్రమశిక్షణ కమిటి సభ్యులు కందుకూరి శివశంకర్, రాపర్తి వీరేష్, దండుగుల యల్లయ్య, తావుర్య పాల్గొన్నారు.

## సపాయిల ఆరోగ్యమే ప్రాధాన్యం



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం మున్సిపల్ కార్యాలయంలో సఫాయిమిత్ర సురక్షా ఏవం సమ్మాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటిలో పారిశుద్ధ్య విధులు నిర్వహిస్తున్న సఫాయి మిత్రలు కోసం ప్రత్యేకంగా ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నూకల సందీప్‌రెడ్డి, కమిషనర్ నాగరాజు, మండల వైద్యాధికారిణి నాగిని, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## చెక్కులు పంపిణీ



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బుధవారం పట్టణంలోని పలువురు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గెల్లి రవి ఆధ్వర్యంలో కౌన్సిలర్లు, బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.

## పోషణ్ మాసోత్సవాలు

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** మండలంలోని కల్లూరు గ్రామంలో పెంచికల్ దిన్నె సెక్టార్ స్థాయిలో 9వ రాష్ట్రీయ పోషణ్ మాసోత్సవ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కల్లూరు గ్రామ సర్పంచ్ చలసాని మంజుల శ్రీనివాస్ మాట్లాడుతూ మన ప్రాంతంలో సులభంగా లభించే స్థానిక, సంప్రదాయ ఆహార పదార్దాలను ప్రతి ఒక్కరు తమరోజు వారి ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు, సిడిపివో పడమట పార్వతి, సూపర్‌వైజర్లు యశోధ, రాజ్యలక్ష్మి, వైద్యాధికారి సీతమహాలక్ష్మి, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# పాడైన రోడ్లకు వెంటనే మరమ్మతు చేయాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** సూర్యాపేట మున్సిపాలిటి పరిధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల వలన పాడైన రోడ్లను వెంటనే మరమ్మత్తులు పూర్తి చేయించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. బుధవారం ఆయన మున్సిపల్ కమీషనర్ హన్మంత రెడ్డితో కలిసి 14వ వార్డు వినాయకనగరం, కృష్ణనగర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీలలో రోడ్లను తనిఖీ చేశారు. వినాయక నగర్ మెయిన్ రోడ్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వలన డ్యామేజ్ అయిన రోడ్లను పరిశీలించి నాణ్యతతో త్వరితగతిన రోడ్లకు మమ్మత్తులు చేయించాలని ఆదేశించారు. కృష్ణనగర్ కాలనీ పార్కును సందర్శించి పార్కు అభివృద్ధి గురించి మున్సిపల్ కమీషనర్, మున్సిపల్ ఈఈతో చర్చించారు. వార్డులో ఉన్న ఓపెన్ ప్లాట్లలో చెత్త పేరుకుపోయినందు వలన వర్షాకాలం దోమలు, అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున వెంటనే చెత్తను తొలగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గాలి సాయికిరణ్, మున్సిపల్ ఈఈ కిరణ్ కుమార్, పబ్లిక్ హెల్త్ డిఈ రమాదేవి, ఎస్‌సి వెంకటేశ్వర్లు, ఏఇ అనిల్ పాల్గొన్నారు.

# 100 పడకల దవాఖాన ఘనత బిఆర్‌ఎస్‌దే



**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ పట్టణంలో వంద పడకల దవఖానను తామే మంజూరు చేయించినట్లు మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి చెప్పుకోవడం విడ్డురంగా ఉందని, ఆ ఘనత బిఆర్‌ఎస్ ప్రభుత్వానిదేనని... ప్రభుత్వ రికార్డుల సాక్షిగా వాస్తవాలను ప్రజల ముందు ఉంచుతున్నానని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ స్పష్టికరించారు. బుధవారం నత్తనడక నడుస్తున్న ప్రభుత్వ దావఖాన ప నులను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పెరుగుతున్న జనాభాకు, కోదాడ ప్రజల అత్యవసర వైద్య అవసరాలకు అనుగుణంగా మాతాశిశు ఆరోగ్యాన్ని లక్ష్యంగా చేసుకుని 30 పడకల ప్రభుత్వాసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయించానని తెలిపారు. నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ చొరవతో 442 జీవో ద్వారా ఆగస్టు 2023తన పట్టుదలతో రూ.26 కోట్ల నిధులు మంజూరు చేయించిన జీవోను చూపిస్తూ గుర్తు చేశారు. ప్రభుత్వం మారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే నెల తిరగకుండానే ముగ్గురు మంత్రులు కోదాడకు వచ్చి హాడావుడిగా కొబ్బరికాయలు కొట్టి, శిలఫలకాలు వేశారని ఆయన విమర్శించారు. అయితే కొబ్బరికాయ కొట్టిన రోజే నిధులు ఉన్నప్పుడు దాదాపు ఒక సంవత్సరం పాటు అక్కడ తట్టెడు మట్టి ఎందుకు పోయలేదని ప్రశ్నించారు. ఈ 100 పడకల ఆసుపత్రి జీవో, 29 కోట్ల నిధులు బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఇవ్వలేదని తమరు నిరూపిస్తే తాను దేనికైనా సిద్ధమన్నారు. ఈ సమావేశంలో బిఆర్‌ఎస్ నాయకులు ఎస్‌కె నయీం, పైడిమర్రి సత్యబాబు, చీమ నరేష్, భాగ్యమ్మ, గట్ల కోటేశ్వరరావు, కరీముల్లాబాబా, ఉపేందర్‌గౌడ్, శ్రీనివాస్, అలవాల వెంకట్ పాల్గొన్నారు.

## ఉచిత గుండె వైద్య పరీక్షలు

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** షటిల్ ఆడుతూ గుండెపోటుకు గురై ఆకస్మికంగా మృతి చెందిన రేడియోగ్రాఫర్ వెలుగు కరుణాకర్ (60) జ్ఞాపకార్థం అక్టోబర్ మొదటి వారంలో సూర్యాపేట పట్టణంలోని షటిల్, జిమ్ క్రీడాకారులకు ఉచిత గుండె సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు పట్టణ ప్రముఖ వైద్యుడు, కౌన్సిలర్ ఊర రామ్మూర్తి యాదవ్ తెలిపారు. బుధవారం సూర్యాపేట పబ్లిక్ క్లబ్‌లో పట్టణ షటిల్ క్రీడాకారుల ఆధ్వర్యంలో నిర్వహించిన కరుణాకర్ సంస్మరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కరుణాకర్ ఆకస్మిక మృతి క్రీడాలోకానికి, తోటి క్రీడాకారులకు తీరని లోటన్నారు. ఎంతో చురుకుగా క్రీడల్లో పాల్గొనే ఒక మేటి క్రీడాకారుడు ఆకస్మాత్తుగా మృతి చెందడం ప్రతి ఒక్కరికి గుణపాఠంగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంహెచ్ఓ గాజుల చంద్రశేఖర్, డాక్టర్ తమ్మారెడ్డి మురళీమోహన్, న్యాయవాదులు బత్తిని వెంకటేశ్వర్లు, ఫరీద్ పాల్గొన్నారు.



# పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల్లో బిసిలకు కాంగ్రెస్ అన్యాయం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ రాష్ట్రంలో ఖాళీ కాబోతున్న రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలను అగ్రవర్ణాలకే కేటాయించి కాంగ్రెస్ పార్టీ బీసీలను తీవ్రంగా మోసం చేసిందని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మండిపడ్డారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని బీసీ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కేవలం ఒకే వర్గం ఓట్లు వేస్తే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాలేదని, బహుజనులు, బీసీల మద్దతుతోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. ఎన్నికల ముందు బీసీలపై కపట ప్రేమ నటిస్తూ, అధికారంలోకి వచ్చిన తర్వాత పదేపదే అవమానాలకు గురి చేయడం కాంగ్రెస్ నాయకులకు అలవాటుగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపదికన, సామాజిక సమీకరణాల ప్రకారం చూసినా కచ్చితంగా ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని బీసీ అభ్యర్థికి కేటాయించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రెండు ఖాళీ స్థానాల్లోనూ రెడ్డి సామాజికవర్గానికి చెందిన అభ్యర్థులకే అవకాశమిచ్చి బీసీల ఉనికిని ప్రశ్నించేలా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో దాసరావు జయరాజ్, నాయిని భాస్కర్, పట్టేటి రమేష్, శైలేందర్ పాల్గొన్నారు.




## పారిశుద్ధ్య కార్మికుల భద్రత, గౌరవం, సంక్షేమానికి ప్రాధాన్యం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** పారిశుద్ధ్య కార్మికుల భద్రత, గౌరవం, సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తామని మున్సిపల్ కమీషనర్ హన్మంత రెడ్డి అన్నారు. స్వచ్ఛతా హి సేవా 2026 కార్యక్రమంలో భాగంగా సఫాయి మిత్ర సురక్షా ఏవం సమ్మాన్ శిభిరాన్ని బుధవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు రక్షణ పరికరాలను అందజేసి మాట్లాడారు. పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎంతో కీలకమన్నారు. విధి నిర్వహణలో కార్మికుల భద్రత కోసం తప్పనిసరిగా రక్షణ పరికరాలను వినియోగించాలని సూచించారు. పని ప్రదేశాల్లో భద్రతా ప్రమాణాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చన్నారు.

## తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శిగా ఎస్‌కె మస్తాన్ నియామకం



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జాగృతి నూతన రాష్ట్ర కమిటి నిర్మాణంలో భాగంగా హుజూర్‌నగర్ నియోజకవర్గానికి చెందిన ఎస్‌కె మస్తాన్‌ను రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. బుధవారం మస్తాన్ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను హైద్రాబాద్‌లో గల జాగృతి కేంద్ర కార్యాలయంలో కలిసి తన మీద నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మస్తాన్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఇటు జాగృతి సంస్థలో వివిధ పదవుల్లో 18 సంవత్సరాల నుండి క్రియాశీలకంగా పనిచేసిన తనను గుర్తించి రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు కల్వకుంట్ల కవితకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు విశేషంగా కృషి చేస్తానని అన్నారు.

## త్రీఫేజ్ విద్యుత్ అందించాలి



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** రైతులకు వ్యవసాయానికి అవసరమైన సమయంలో నిరంతరాయంగా త్రీఫేజ్ విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ బిజేపి ఆధ్వర్యంలో బుధవారం నేరేడుచర్ల విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించచారు. బిజేపి పట్టణ , మండల అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి, చింతకుంట్ల రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు విద్యుత్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పంటలు కీలక దశలో ఉన్న సమయంలో విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయలు ఏర్పడటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. స్పందించిన విద్యుత్ శాఖ ఎఈ శ్రీనివాసరెడ్డి విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు తాళ్ల నరేందర్‌రెడ్డి, సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, ఆకుల జాతయ్య, ఏమిరెడ్డి శంకర్‌రెడ్డి, నందిపాటి హిందుజా పాల్గొన్నారు.

## వీడియో కాన్ఫరెన్స్

**ప్రజాపక్షం/వలిగొండ :** గ్రామ పంచాయతీల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు, వీబీజీ రామ్ జీ పథకం అమలుపై రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో భాగంగా వలిగొండ మండల పరిషత్ కార్యాలయం నుంచి సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీల సర్పంచ్లు, కార్యదర్శులు, ఈజీఎస్ బృందం పాల్గొన్నారు.

# రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి ఎమ్మెల్సీ ఇవ్వడం హర్షణీయం

**ప్రజాపక్షం/తుంగతుర్తి :** నల్లగొండఖమ్మంవరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి పార్టీ అధిష్టానం ఖరారు చేయడం హర్షణీయమని తెలంగాణ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండ రాజు అన్నారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో నిరుద్యోగ యువత కోసం పలు ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేసిందని గుర్తు చేశారు. ఉద్యోగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని అన్నారు. గ్రాడ్యుయేట్లు, ఉద్యోగులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి మద్దతుగా నిలిచి, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# సబ్ స్టేషన్ ఏర్పాటుకు భూమి సదును



**ప్రజాపక్షం/మోతె :** మండల కేంద్రానికి చెందిన రైతులు కలిసికట్టుగా సబ్‌స్టేషన్‌ను మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రభుత్వ భూమి సుమారు ఒక ఎకరం మేరకు తమ స్వంత ఖర్చులు పెట్టుకొని భూమి సదును చేయించారు. విద్యుత్ కోతలతో ఇబ్బందులు పడుతున్న రైతులు సబ్‌స్టేషన్ రావడంతో కష్టాలు తొలగుతాయని భగీరథ ప్రయత్నం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దోసపాటి అనురాధ, ఉపసర్పంచ్ బొక్క ఉపేందర్ రెడ్డి, వార్డు సభ్యులు రాము, సంజీవ, గ్రామ రైతులు కొమ్ము లింగరాజు, ఇండ్ల శ్రీనివాస్, వెంకటేశం, సాలయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పిఎంశ్రీ పాఠశాలల జిల్లాస్థాయి పోటీలు విజయవంతం



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పిఎంశ్రీ పాఠశాలల జిల్లా స్థాయి పోటీలు విజయవంతమయ్యాయి. విద్యార్థులకు జిల్లాస్థాయి క్విజ్, స్పెల్‌బీ, మాక్ పార్లమెంట్ పోటీలను ఐడీఓసి నిర్వహించడం జరిగింది. ట్రైనీ కలెక్టర్లు అనూష, రవి తేజ విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ హరికృష్ణ, ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రవణ్ కుమార్, సూర్యనారాయణ పాల్గొన్నారు.

# పోషణ మాసోత్సవాలు

**ప్రజాపక్షం/నకిరేకల్ :** మండలంలోని నోముల గ్రామంలో పోషణ మహోత్సవాలు బుధవారం నిర్వహించారు. గర్భిణీలకు అంగన్వాడి కేంద్రంలో శ్రీమంతాల కార్యక్రమం చేశారు.ఈసందర్భంగా సూపర్‌వైజర్ భవాని మాట్లాడుతూ మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లల తల్లిదండ్రులకు సమాజంలో అంగన్వాడీ కేంద్రాలు అందిస్తున్న సేవలను వివరించారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం పాక ప్రసాద్,అంగన్వాడీ టీచర్లు లక్ష్మి, సరిత,కైరున్నీసా,అన్నమ్మ,ఇంతియాజ్,గర్భిణులు,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణే ఎజెండా

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణే కైక ఎజెండాగా పోలీస్ శాఖ పనిచేస్తుందని డిఎస్‌పి ప్రసన్న కుమార్ అన్నారు. బుధవారం వార్షిక తనిఖీలలో భాగంగా ఆయన పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను, కేస్ ఇన్వెస్టిగేషన్ డైరీలను క్షుణ్ణంగా పరిశీలించి, అనంతరం పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్‌ను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గడిచిన మూడు సంవత్సరాల కేసుల వివరాల ఆధారంగా మండలంలో నేరాల సరళిని, పురోగతిని విశ్లేషించినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చేపట్టిన స్టే అలైవ్ అవగాన కార్యక్రమం ద్వారా ప్రజల్లో మంచి మార్పు వచ్చిందన్నారు. దీనివల్ల మండలంలో యాక్సిడెంట్ కేసుల సంఖ్య గణనీయంగా తగ్గుముఖం పట్టిందని హర్షం వ్యక్తం చేశారు.



యువత భవిష్యత్తును నిరుగారుస్తున్న గంజాయి, డ్రగ్స్ వంటి మహమ్మారులపై తాము ప్రత్యేక నిఘా ఉంచామని, వాటి నిర్మూలనకు గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతాల నుండి రాత్రి సమయాల్లో జరిగే అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవడానికి ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ తనిఖీలో సూర్యాపేట రూరల్ సిఐ రాజశేఖర్, ఎస్ఐ బాలు నాయక్ పాల్గొన్నారు.

# చందుపట్ల పిఏసిఎస్ సంఘం సమావేశం



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** చందుపట్ల పిఏసిఎస్ సంఘం గోదాము ఆవరణలో చైర్ పర్సన్ జీలుగు సతీష్ పవన్ అధ్యక్షతన 2026/27 అర్థ వార్షిక మహాజన సభ సమావేశం నిర్వహించబడినది. సంఘ మహాసభ కార్యక్రమంలో జీలుగు సతీష్ పవన్ మాట్లాడుతూ సంఘంలో రుణమాఫీ అర్హులైన రెండు లక్షల లోపు ఉన్న సభ్యులకు రుణ మాఫీ ప్రయత్నం చేయుటకు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రుణమాఫీ మంజూరు కొరకు ప్రయత్నంలో చేయుటకు కృషి చేస్తున్నట్లు తెలిపినారు. సంఘంలో అర్హులైన వారికి అప్పులు మంజూరు చేయుటకు సంఘంలో అప్పులు పొందిన సభ్యులు ఆకాల మరణం చెందిన వారికి చెల్లించే ఆర్థిక సాయం రూ.30,000 లను పునః ప్రారంభిస్తు తీర్మానం చేశారు. అదేవిధంగా ఎఫ్‌పిఒ ద్వారా ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ సంస్థ ద్వారా సబ్సిడీ అప్పు పొంది సంస్థ అభివృద్ధికి పాటుపడతామని తెలిపినారు. అదేవిధంగా సంఘంలో మహాసభకు హాజరైన సహకార శాఖ అధికారి యాదాద్రి భువనగిరి నాగార్జున మాట్లాడుతూ సంఘంలో ఎఫ్‌పిఒకి సంబంధించిన అప్పు మంజూరు చేయుటకు కృషి చేస్తున్నట్లు ఎస్‌బిఐ బ్యాంకులో ఫ్రీజ్ చేసిన అకౌంటును విడుదల చేశారని ఎఫ్‌పిఒ ద్వారా సంఘం అభివృద్ధికి అన్ని సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమములో చైర్ పర్సన్, చిన్నం ఉప్పలయ్య, మాటూరి నవనీత, నల్ల భక్తమ్మ, సుర్వి కృష్ణ, సిలువేరు నరేష్, పాక వెంకటేశం, నల్లమాసు శివ రాజు, అంగడి బుచ్చయ్య, సురుపంగ రవి, పెద్దిటి సుమీలమ్మ, వడ్డే నరేష్, దంతూరి సత్తయ్య, సంఘం సీఈఓ నల్లమాస రాములు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా రిసార్ట్ నిర్వహణపై ఆరోపణలు

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** బొమ్మలరామారం మండలంలోని రంగాపురం గ్రామపంచాయతీ పరిధిలో గల గరుడ రిసార్ట్ నిర్వహణపై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి.గ్రామపంచాయతీ నుంచి కేవలం భవన నిర్మాణానికి అనుమతి తీసుకుని, రిసార్ట్ నిర్వహణకు అవసరమైన ఇతర అనుమతులు లేకుండానే కార్యకలాపాలు కొనసాగిస్తున్నారనే ఆరోపణలు స్థానికుల నుంచి వ్యక్తమవుతున్నాయి. భవన నిర్మాణానికి తీసుకున్న అనుమతితోనే రిసార్ట్ నిర్వహణ చేపడుతున్నారనే ఆరోపణల నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. రిసార్ట్‌లో నిర్వహిస్తున్న కార్యకలాపాలకు అవసరమైన గ్రామపంచాయతీ, పర్యాటక, అగ్నిమాపక, ఇతర శాఖల అనుమతులు ఉన్నాయా? లేదా? అనే విషయాలను అధికారులు స్పష్టం చేయాలని కోరుతున్నారు.అనుమతుల విషయంలో




నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే సంబంధిత అధికార యంత్రాంగం చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు స్పందించి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

**గ్రామపంచాయతీ కార్యదర్శి మానస వివరణ :** గరుడ రిసార్ట్‌కి ఎలాంటి పర్మిషన్లు ఇవ్వలేదని, కేవలం రెండు భవనాల కొరకు పర్మిషన్లు తీసుకున్నారని ఆమె అన్నారు.

# స్వచ్ఛత హీ సేవా 2026లో భాగంగా సఫాయి మిత్ర కోసం హెల్త్ క్యాంప్

**ప్రజాపక్షం/దేవరకొండ;** స్వచ్ఛత హీ సేవా 2026 కార్యక్రమంలో భాగంగా బుధవారం సిడిఎంఏ ఆదేశాల మేరకు సఫాయి మిత్ర హెల్త్ క్యాంపును దేవరకొండ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా చైర్మన్ పున్న శైలజ మాట్లాడుతూ సఫాయి మిత్రలు ప్రతిరోజు పట్టణ పరిశుభ్రత కోసం అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని, వారి ఆరోగ్యం మరియు భద్రతకు మున్సిపాలిటీ ప్రాధాన్యత



ఇస్తుందని తెలిపారు. పారిశుద్య సిబ్బంది ఆరోగ్య భద్రతకు అవసరమైన చర్యలు తీసుకుంటామని, వారు ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో హెల్త్ డిపార్ట్ మెంట్ వైద్యులు, సిబ్బంది, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ కుటుంబాలకు భరోసా పిఆర్‌టియు సంఘం

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** మరణించిన ఉపాధ్యాయ కుటుంబాలకు పిఆర్‌టియు సంఘం ఎల్లవేళలా అండగా ఉంటుందని ఎంఎల్‌సి పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. ఇటీవల అకాల మరణం చెందిన పిఆర్‌టియు టిఎస్ సీనియర్ నాయకులు, ఎంపిపిఎస్ దుబ్బతండ, ఎస్‌జిటి అంతటి త్రివేద కుటుంబ సభ్యులను సూర్యాపేటలోని వారి నివాసంలో కుటుంబ సభ్యులను పరామర్శించి పిఆర్‌టియు సంక్షేమ నిధి నుండి రూ.1లక్ష చెక్కును, ఉపాధ్యాయుల బృందం నుండి సేకరించిన రూ.1,36,000లను ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిఆర్‌టియు ఒక మంచి నాయకుడిని కోల్పోయిందన్నారు. త్రివేద సంఘానికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తంగెళ్ల జితేందర్ రెడ్డి, తీగల నరేష్, రాష్ట్ర ఆడిట్ కమిటీ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పెన్‌పహాడ్ ఎంఇఓ నకిరేకంటి రవి పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైంది



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని, తల్లి తండ్రి తర్వాత గురువే దైవంగా భావించాలని జిల్లా విద్యాశాఖ సీఎంఓ లింగారెడ్డి అన్నారు.ఆయన బుదవారం మోటకొండూర్ మండల కేంద్రంలోని ఎంఆర్‌సి భవన్‌లో ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమంలో పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులకు మేమోంటో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. మండల విద్యాశాఖ అధికారి కేతిరెడ్డి రఘురాం రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రీహరి అయ్యంగార్, యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొప్పుల వెంకట్ రెడ్డి, మోటకొండూర్ ఎంపీడీఓ ఇందిర, తహసిల్దార్ రాజేంద్రప్రసాద్, ఎస్సై కుమారస్వామి యాదవ్ పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధే లక్ష్యం

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** రైతుల అభివృద్ధి లక్ష్యంగా గడ్డిపల్లి రైతు సేవ సహకార సంఘం పనిచేస్తుందని సంఘ చైర్మన్ గంటా సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గడ్డిపల్లిలో రైతుసేవా సహకార సంఘ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణ సదుపాయాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులకు అవసరమైన స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు పొందేందుకు బడ్జెట్ అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. అర్హత కలిగిన రైతులు సంఘ కార్యాలయంలో సంప్రదించి రుణ సదుపాయాలను వినియోగించుకోవాలని సూచించారు. రైతుల ఆర్థికాభివృద్ధికి సహకార సంఘం ద్వారా అందిస్తున్న సేవలను మరింత విస్తృతంగా వినియోగించుకోవాలని కోరారు. రుణాలను వ్యవసాయ అవసరాలకు సద్వినియోగం చేసుకుని రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.






## విద్యా సేవా రత్న' అవార్డు

**ప్రజాపక్షం/రామన్నపేట :** జిల్లా స్థాయిలో 'విద్యా సేవా రత్న' అవార్డుకు మదర్ థెరిసా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ఉపాధ్యాయురాలు మహమ్మదీ బేగం ఎంపిక య్యారు.ట్రస్మా రాష్ట్ర మరియు జిల్లా నాయకుల చేతుల మీదుగా ఆమె మెమెంటో అందుకున్నారు. ఈ సంద ర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మార్టిన్ ఉపాధ్యాయురా లికి అభినందనలు తెలిపారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి




**ప్రజాపక్షం/నడిగూడెం:** విద్యార్థులు చెడు వ్యసనాలకు, మత్తుకు దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలను ఎంచుకో వాలని లక్ష్యం దిశగా ముందుకు సాగాలని మునగాల సిఐ రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం నడిగూడెం లోని కెవిఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలీస్ శాఖ జాతీయ సేవా పథకం యూనిట్ వన్ అండ్ టూ ఆధ్వర్యంలో నిర్వహించిన సైబర్ నేరాలపై అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు కృషి చేస్తూ డ్రగ్స్ రహిత, నేర రహిత సమాజ నిర్మాణానికి తమవంతు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో నడిగూడెం ఎస్ఐ తేజ స్విని, కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ కర్నాటి శ్రీధర్, అధ్యా పకులు సిహెచ్ కృష్ణ, మహేష్, ఉపేందర్, జాతీయ సేవా పథకం యూనిట్ అధికారి నాగరాజు పాల్గొన్నారు.

## యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా మేకల పాండు యాదవ్

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** భారతీయ జనతా యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించిన సందర్భంగా రాష్ట్ర నాయకత్వానికి బిజెపి జిల్లా అధ్యక్షులకు, యువమోర్చా జిల్లా అధ్యక్షులకు మేకల పాండు యాదవ్ హృదయపూ ర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పాండు యాదవ్ మాట్లాడుతూ ఈ బాధ్యత కేవలం ఒక పదవి కాకుండా, ప్రజలకు పార్టీ సేవ చేసే గొప్ప అవకాశం గా భావిస్తానని అన్నారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి నాయ కుల మార్గదర్శకత్వంలో కార్యకర్తల సహాయంతో నిజాయి తీగా అంకితభావంతో బాధ్యతాయుతంగా పని చేస్తానని హామీ ఇచ్చారు. యువత పార్టీ సిద్ధాంతాల వైపు తీసుకురా వడంతో పాటు ప్రజా సమస్యల కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**ప్రజాపక్షం/డిండి;** డిండి మండలం తవక్లాపూర గ్రామం లోని ఐక్యత అభివృద్ధి యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామంలో మరణించిన వారి కుటుంబానికి రూ. 3వేలు అందిస్తూ వారికి ఆసరా నిలుస్తున్నారు. ఇటీవల గ్రామా నికి చెందిన వంకేశ్వరం లాలమ్మ మరణించడంతో వారి కుటుంబానికి బుధవారం రూ. 3వేల ఆర్థిక సాయాన్ని గ్రూప్ సభ్యులు అందజేయడం జరిగింది. ఈకార్యక్ర మంలో సంఘం సభ్యులు, యువత పాల్గొన్నారు.



## అర్హులైన గీత కార్మికులకు పెన్షన్ ఇవ్వాలి




**ప్రజాపక్షం/బీబీనగర్ :** అర్హులైన గీతా కార్మికు లందరికీ పెన్షన్ ఇవ్వాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగోని జయరా ములు గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధ వారం మండల పరిషత్ కార్యాలయం వద్ద గీతా కార్మికులతో ధర్నా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిబంధన ప్రకారం రాష్ట్రంలో అర్హులైన గీతాలు కొత్తగా 37,411 మంది దరఖాస్తు చేసు కున్నారని వారందరికీ ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం వెంటనే పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం కమిటీ అధ్యక్షులు చెరుకు బాలాజ్ గౌడ్, జిల్లా ఉపాధ్య క్షులు ఎరుకల బిక్షపతి, గౌరవ అధ్యక్షులు కొంతం లింగయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి పందాల శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, బాల మల్లేష్ గౌడ్, సుధాకర్ గౌడ్, రంగ గోపాల్ గౌడ్, వివిధ గ్రామాల కల్లుగీత పారిశ్రామిక సహ కార సంఘం సొసైటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల అభివృద్ధి అధి కారికి వినతి పత్రం అందజేశారు.

## 48వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** బుల్లెట్ ట్రైన్ సాధన సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు బుధవారంతో 48వ రోజుకు చేరింది. ఈ దీక్షలో మాలమహానాడు నాయకులు కూర్చోగా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పెరు మాళ్ళ అన్నపూర్ణ వారికి సంఘీభావం తెలిపి మాట్లాడారు. జాతీయ రహదారి 65కు సమాంత రంగా సూర్యాపేట మీదుగా మొదటి అలైన్ మెంట్ ప్రకారం కొనసాగించాలని డిమాండ్ చేశారు. పోరాడితే ఏదైనా సాధించుకుంటామని తెలంగాణ రాష్ట్రాన్ని అలాగే సాధించుకున్నామని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మొదటి అలైన్మెంట్‌ను కొనసాగించే విధంగా బహిరంగ ప్రకటన చేయాలన్నారు. లేనిపక్షంలో ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరిం చారు. ఈ దీక్షలో మాలమహానాడు జాతీయ అధ్యక్షులు తలమల్ల హసేన్, అనుములపూరి వినయ్, కామళ్ళ రవి, వెంకటనర్సయ్య, చందా దాస్, పెరుమాళ్ళ రాజారావు, మద్దూరి కుమార్ తదితరులు కూర్చున్నారు.

## క్రీడలకు అండగా నేనావత్ దేవరన్



**ప్రజాపక్షం/దేవరకొండ;** క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని పెంపొం దిస్తాయని దేవరకొండ ఎంఎల్ఎ నేనావత్ బాలు నాయక్ అన్నారు. విద్యార్థులు, యువత క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దేవరకొండలో నిర్వహిస్తున్న 70వ ఎస్‌జిఎఫ్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంఎల్ఎ బాలునాయక్ కుమారుడు దేవరన్ నాయక్ సహకారం అందిస్తున్నారు. ఈ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు భోజన సౌకర్యం కల్పించడంతో పాటు విజేత జట్టుకు బహుమ తులు అందించే బహుమతుల దాతగా దేవరన్ నాయక్ వ్యవహరిస్తున్నారు. 70వ ఎస్‌జిఎఫ్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో దేవరకొండ, నల్గొండ, నకిరేకల్, నాగార్జునసాగర్, మును గోడు, మిర్యాలగూడ నియోజకవర్గాలకు చెందిన క్రీడాకారులు పాల్గొంటున్నారని అన్నారు. దేవర కొండలో స్పోర్ట్స్ అకాడమితో పాటు ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయబోతున్నట్లు ఎంఎల్ఎ బాలునాయక్ తెలిపారు. రూ. 9.60కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నా మని, ప్రభుత్వ జూనియర్ కాలేజీ అభివృద్ధికి రూ. 2.50కోట్లతో పనులు చేపట్టనున్నట్లు తెలి పారు. 70వ ఎస్‌జిఎఫ్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీ లకు సహకరిస్తూ క్రీడాకారులకు భోజన సౌకర్యం కల్పించడం, విజేతలకు బహుమతులు అందించేందుకు ముందుకు వచ్చిన నేనావత్ దేవ రన్‌నాయక్‌కు క్రీడాకారులు నిర్వాహకులు అభి నందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో సబ్ కలె క్టర్, ఎస్‌జిఎఫ్ నిర్వాహకులతో పాటు మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, వెంకటేష్‌గౌడ్, కౌన్సిలర్లు, సురేష్‌గౌడ్, మల్లారెడ్డి, రాంసింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొ న్నారు.

## కంది హనుమాన్ ప్రసాద్‌కు ఘన సన్మానం



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** మున్సిపాలిటీలో పారి శుధ్య నిర్వహణలో చొరవ చూపిన సానిటరీ ఇన్ స్పెక్టర్ కంది హనుమాన్ ప్రసాద్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్,మున్సి పల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్‌లు ఘనంగా సన్మానించారు.పట్టణ పారిశుధ్య నిర్వహణలో ప్రత్యేక చొరవ చూపడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించిన వారిని గుర్తించి పెనాల్టీలు విధించ డంలో ఆయన కీలక పాత్ర పోషించారని అభినం దించారు. వినాయక నిమజ్జన కార్యక్రమాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవం తంగా నిర్వహించడంలో పారిశుధ్య సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ హనుమాన్ ప్రసాద్ కీలకంగా వ్యవహరించారని కొనియాడారు.పట్ట ణంలో పారిశుధ్య ప్రమాణాలు మెరుగుపడేలా నిరంతరం పర్యవేక్షిస్తూ, నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవడం అభినందనీయమ న్నారు.పట్టణ పరిశుభ్రత,పారిశుధ్య పరిరక్షణకు అధికారులు, సిబ్బంది మరింత అంకితభావంతో పనిచేయాలని చైర్‌పర్సన్, కమిషనర్ సూచిం చారు. ఈ సందర్భంగా హనుమాన్ ప్రసాద్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలి పారు.కార్యక్రమంలో మున్సిపల్ అధికా రులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/చందూరు:** బైక్ అదుపుతప్పి ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి చెందిన సంఘటన చందూరు మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు ,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కనగల్లు మండలం పొనుగోడు గ్రామానికి చెందిన బండమీది శ్రీనివాస్ వయస్సు (52). వృత్తిరీత్యా బైక్ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. మంగళవారం రాత్రి బండమీది శ్రీనివాస్ మెడిసిన్ కోసం చందూ రుకు వచ్చి తిరిగి తన స్వగ్రామం పొనుగోడుకు హెచ్ఎఫ్ డీలక్స్ బైక్‌పై వెళ్లుతూ మార్గమధ్యంలోని ఉడుతలపల్లి శివారులో బైక్ అదుపుతప్పి ప్రమాదవశాత్తు రోడ్డు ప్రక్కనెవున్న పడిపోగా శ్రీనివాస్ కు తల పైన గాయాలు అయ్యి అక్కడే చనిపోయాడు. మృతుడు శ్రీని వాస్ భార్య నాగలక్ష్మి ఇచ్చిన పిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేయడమైనదని ఎస్ఐ శివకుమార్ తెలిపారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండలం రాముని గుండ్ల తండ గ్రామపం చాయతీ ఆవరణలో సర్పంచ్ బానోతు గోపీ నాయక్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. వాసవి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, కంటి ఆరోగ్యంపై అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మహమ్మద్ జమీల్ మాట్లాడుతూ కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటిక ప్పుడు కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అవసర మైన వారికి తదుపరి వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసు కుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోతు గోపీ నాయక్, ఉపసర్పంచ్ శ్రావణిశ్రీనివాస్, పంచాయతీ సెక్రటరీ టి.విద్య, వార్డు సభ్యులు, వృద్ధులు, మహిళలు, గ్రామస్తులు తదిత రులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బ్రాహ్మణపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం స్మార్ట్ రేషన్ కార్డులను సర్పంచ్ అలకుంట్ల సుధాకర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ పెద్దిరాజు, పంచాయతీ కార్యదర్శి సోఫియా, వార్డు సభ్యులు శారద, నర్సింహాచారి, రంజిత్, యాకమ్మ, లింగయ్య, శ్రావణి పాల్గొన్నారు.

### పుల్లెంలలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**ప్రజాపక్షం/చందూరు:** మండల పరిధిలోని పుల్లెంల గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ముక్కాముల వెంకన్న యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలన అధికారి రమేష్ , పంచాయితీ కార్యదర్శి అంజయ్య . డీలర్ పాండరీ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/చందూరు:** చందూరులోని తహసీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం 30మంది లబ్ధిదారులకు మంజూ రైన కళ్యాణ లక్ష్మీ షాదీముబారక్ చెక్కులను తహసీల్దార్ రమాకాంత్ శర్మ , చందూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద కుటుంబాల ఆడ పిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కళ్యాణ లక్ష్మీ పథకాన్ని అమలు చేస్తుందని అన్నారు.





## పల్లా జంగారెడ్డి పార్థివదేహానికి ఎమ్మెల్యే నివాళి

**ప్రజాపక్షం/దేవరకొండ;** మండల పరిధిలోని పడమటి పల్లి గ్రామానికి చెందిన పల్లా శ్రీనివాస్‌రెడ్డి(రెడ్డి బుక్‌సెంటర్) తండ్రి పల్లా జంగారెడ్డి పల్లా జంగారెడ్డి మృతి చెందిన విషయం తెలుసుకున్న దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ బుధవారం వారి స్వగ్రామం అయిన పడమటిపల్లి గ్రామానికి చేరుకొని పల్లా జంగా రెడ్డి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట మారుపాకుల సురేష్‌గౌడ్, మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, తదితరులు ఉన్నారు.

## డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని గడ్డిపల్లి మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాల దూరంగా ఉండాలని, వాటివల్ల వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబం, సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జె.ప్రసన్నకుమారి, ఉపాధ్యాయులు నాగరాజు, సతీష్ కుమార్, శివకృష్ణ, విష్ణువర్ధన్, అక్బర్, అనిల్, నవాబ్, రమేష్, ప్రమీల పాల్గొన్నారు.

## చెక్కు పంపిణీ

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండలంలోని కల్మల్‌చెరువు గ్రామానికి చెందిన అమరవరపు మేరమ్మ కు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు 32500ను జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బచ్చలకూరి కృష్ణప్రసాద్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద, మద్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా ఉంటుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా అవసరమైన సహాయం అందేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పున్న నాగరాజు, అమరవరపు గిరి, అమరవరపు శ్రీను పాల్గొన్నారు.

## లింగా నాయక్‌కు ఘనంగా సన్మానం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** టీజీఎస్‌ఆర్‌టిసిలో 35 సంవత్సరాల పాటు డ్రైవర్‌గా సేవలందించిన కొర్ర లింగా నాయక్ బుధవారం పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా నల్లగొండ డిపో మేనేజర్ మేరీ లావణ్య ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డిపో ఆవరణలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో లింగా నాయక్‌ను పలువురు సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆర్టీసీకి ఆయన అందించిన సేవలను పలువురు అభినందించారు.అనంతరం టీఎన్‌జిఓ భవనంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆలిండియా బంజారా సేవా సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ ప్రవీణ్ నాయక్,జగన్ సింగ్ నాయక్ పాల్గొన్నారు.



## అన్ని వసతులతో ఔట్‌డోర్ స్టేడియం...



**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ పట్టణంలోని తాటికోల్ రోడ్డు పెంచికల్ పహాడ్ ప్రాంతంలో క్రికెట్‌తో పాటు ఇతర క్రీడలు ఆడేందుకు ఔట్‌డోర్ స్టేడియం ఏర్పాటు కోసం దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈసందర్భంగా ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించిన ఎంఎల్‌ఏ క్రీడాకారులకు, ప్రేక్షకులకు అవసరమైన అన్ని సౌకర్యాలతో స్టేడియాన్ని అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు. స్టేడియం చుట్టూ హైమాస్ట్ లైట్లు, ఫ్లడ్ లైట్లను ఏర్పాటు చేసి రాత్రివేళలోనూ క్రికెట్‌తో పాటు ఇతర క్రీడలు నిర్వహించుకునేలా ప్రణాళిక రూపొందించాలని ఎంఎల్‌ఏ సూచించారు. స్టేడియం చుట్టూ ప్రేక్షకులు కూర్చొని ఆటలను వీక్షించేలా సీటింగ్ గ్యాలరీలు ఏర్పాటు చేయాలని సూచించారు. డ్రెస్సింగ్ రూం, విశ్రాంత గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, ప్రథమ చికిత్స కేంద్రం, పరికరాలను భద్రపరిచే గదులు, అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేయాలని అధికారులతో చర్చించారు. ప్రతి పాదిత ఔట్‌డోర్ స్టేడియాన్ని క్రీడాకారులకు ఉపయోగపడేలా ప్రేక్షకులకు సౌకర్యవంతంగా, అన్ని మౌలిక వసతులతో కూడిన ఆధునిక క్రీడా వేదికనుగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు, మారుపాకుల సురేష్‌గౌడ్, ఎన్‌విటి, సాయిచంద్రగౌడ్, బద్య, పాపానాయక్, ఉమామహేశ్వర్, బాబురాం తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ ఆస్పత్రికి కొత్త ఊపిరి..



**ప్రజాపక్షం/నందికొండ:** స్థానిక నందికొండ మున్సిపాలిటీ లోని ప్రభుత్వ కమలా నెహ్రూ ఏరియా ఆస్పత్రిలో వైద్య సేవలను మరింత మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు నల్లగొండ జిల్లా వైద్య విధాన పరిషత్ ఆస్పత్రుల జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ భాను ప్రసాద్ తెలిపారు.గతంలో ఇదే ఆస్పత్రిలో సీఎంఓ, ఆర్ఎంఓగా విధులు నిర్వహించిన ఆయన జిల్లా కోఆర్డినేటర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా సాగర్ ఆస్పత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఓపీ విభాగంతో పాటు వివిధ వార్డులను పరిశీలించి, రోగులకు అందుతున్న వైద్య సేవలపై నేరుగా వారిని అడిగి తెలుసుకున్నారు.వైద్యులు,సిబ్బంది అందిస్తున్న సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని భాను ప్రసాద్ పేర్కొన్నారు.ముఖ్యంగా ఆస్పత్రిలో కాన్పుల సంఖ్యను పెంచే దిశగా రాత్రివేళల్లోనూ వైద్యులు అందుబాటులో ఉండేలా త్వరలో ఏర్పాట్లు చేస్తామని వెల్లడించారు.అనంతరం వైద్యులు,సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి ఆస్పత్రి పనితీరు, అందుతున్న సేవలు, అవసరమైన మెరుగుదలలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరికృష్ణ,ఆర్ఎంఓ అనిత, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## దాడులు పునరావృతమైతే సహించం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** సొంత గృహంలో ప్రార్థనలు చేసుకుంటున్న పాస్టర్ కుటుంబంపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని యునైటెడ్ దళిత క్రిస్టియన్ ఫడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెదమాము డేవిడ్ రాజు,సాగర్ నియోజకవర్గ పాస్టర్స్ ఫలోషిప్ అధ్యక్షుడు దుబ్బ డేవిడ్ రాజ్ అధికారులను కోరారు.బుధవారం కలెక్టరేట్ ఎదుట యూడీసీఎఫ్ ఆధ్వర్యంలో క్రైస్తవులు నిరసన తెలిపి కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతపల్లి మండలం కుర్మేడు గ్రామంలో ఒక పాస్టర్ తన నివాస గృహంలో ప్రార్థన చేస్తుండగా కొంతమంది యువకులు పాస్టర్ కుటుంబం,అక్కడ ఉన్న మహిళలు,యువకులపై దాడి చేయడని తీవ్రంగా ఖండించారు.క్రైస్తవులు జనావాసాల దగ్గర ప్రార్థన చేసుకోవడాన్ని నేరంగా చూడటం సరికాదన్నారు.ఈ దాడులు క్రైస్తవుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని,క్రైస్తవులపై దాడులు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.భవిష్యత్తులో ఇలాంటి దాడులు పునరావృతమైతే సహించబోమని హెచ్చరించారు. సహించబోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో హాలియా మండల అధ్యక్షుడు ఏపీ ప్రభాకర్, నిడమానూరు మండల అధ్యక్షుడు యోహాను, వైస్ ప్రెసిడెంట్ బొజ్జ విజయరాజు, పాస్టర్ జీవన్,రవికుమార్,ఎలీషారావు,రాజ్‌పాల్ పాల్గొన్నారు.

## హెల్త్ క్యాంప్



**ప్రజాపక్షం/చండూరు:** స్వేచ్ఛత హి సేవలో భాగంగా చండూరు మున్సిపాలిటీలో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. హెల్త్ క్యాంపులో మున్సిపాలిటీ సిబ్బందికి చండూరు పిహెచ్‌సి డాక్టర్లు ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ పారిశుధ్య సిబ్బంది ప్రతి రోజు పట్టణ పరిశుభ్రత ,ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమం ద్వార పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పరిశుభ్రత కార్యక్రమంలో భాగస్వాములైన సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వ్యక్తి గత పరిశుభ్రత ,సురక్షితమైన తాగునీరు ,పరిశుభ్రమైన ఆహారం ,పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మన్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ , డాక్టర్ ఆశా కిరణ్ , మున్సిపల్ మేనేజర్ రాములు , సాయిభారద్వాజ్ , సాయిరాం , అరవింద్ రెడ్డి, మంగమ్మ , ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



## రేవల్లిలో అభివృద్ధి పనులపై గ్రామసభ

**ప్రజాపక్షం/నాంపల్లి :** మండలంలోని రేవల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో బుధవారం వీబీజీ రామ్ జీ పథకంలో భాగంగా ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు.సర్పంచ్ బట్టు శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్లు,పెద్ద సంఖ్యలో గ్రామస్తులు,ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వీబీజీ రామ్ జీ పథకం ద్వారా ఉపాధి హామీ పని దినాలను 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వంగూరి సాయిలు,టెక్నికల్ అసిస్టెంట్ నాగయ్య,ఫీల్డ్ అసిస్టెంట్ అరుణ్, వార్డు సభ్యులు రేవల్లి గణేష్,బాలరాజు,మల్లమ్మ,శ్రీశైలం,భారతమ్మ,అంగన్‌వాడీ టీచర్ రాజకీయ,వీవోఏ శ్రీలత,ఆశా వర్కర్ నాగమణి,జీపీ వర్కర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చేసిన సేవలే గుర్తింపునిస్తాయి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** తమ విధి నిర్వహణలో చేసిన సేవలే ఉద్యోగ విరమణ తర్వాత మంచి గుర్తింపునిస్తాయని నల్గొండ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జెడ్‌పిసీఈవో ప్రేమ్ కిరణ్ రెడ్డి అన్నారు.జిల్లా పరిషత్ సూపరింటెండెంట్ గడుసు సురేందర్ రెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా జిల్లా పరిషత్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గడుసు సురేందర్ రెడ్డి తన ఉద్యోగ కాలంలో ఎటువంటి మచ్చ లేకుండా,ఒక్క మెమో కూడా లేకుండా నిబద్ధతతో,నిజాయితీతో ఉన్నతాధికారుల సూచనలు, సలహాలతో విధులు నిర్వహించారని కొనియాడారు. జిల్లా మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొప్పు రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ ఎస్ఈ మోహన్,ఎంపీడీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు యాకూబ్,నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సోమేశ్,యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు ఎడ్ల సైదులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఎన్‌ఎస్‌ఎస్,ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులు సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.విద్యతో పాటు సామాజిక స్పృహ, అవగాహన ప్రాముఖ్యతను వివరించారు.శిబిరంలో విద్యార్థులు,అధ్యాపకుల ద్వారా 42 యూనిట్ల రక్తాన్ని రెడ్‌క్రాస్ వారికి అందించినట్లు కోఆర్డినేటర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మారం వెంకట రమణారెడ్డి,రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి,ఆచార్య విజయ్ బాబు,ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ షరీఫ్,ఆనంద్,రమేష్ నాయక్,విద్యార్థులు పాల్గొన్నారు.





## అర్హులకే ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలి

**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం ):** ఇందిరమ్మ ఇల్లు రెండో విడత అర్హులైన పేదలకు మాత్రమే మంజూరు చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వంలో పార్టీలకతీతంగా అన్ని పథకాలు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు డ్రా పద్ధతి ద్వారా ఎంపిక చేయడం జరిగిందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ళు కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే మంజూరు చేసారని దీని కారణంగా నిజమైన అర్హులకు నిరుపేదలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా రైతు బందు కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, కోరే బిక్షపతి, పంజాల వెంకటేష్, మాజీ సర్పంచ్ పర్వతాలు, మామిడి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామ సమీపంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న ఆర్టీఓ వాహనాల ఫిట్‌నెస్ సెంటర్ పక్కన గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు సిఐ జి.మన్మథకుమార్ తెలిపారు.సుమారు 50 నుండి 60 మధ్య వయస్సు లోని పురుషుడి మృతదేహం ఉందని సమాచారం రావడంతో సంఘటన స్థలానికి వెళ్ళి చూడగా మృతదేహం కుల్లిపోయి ఉందని చెప్పారు.మృతదేహాన్ని స్వాధీనం చేసుకోని చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చరీలో భద్రపరిచినట్లు తెలిపారు.మృతుడి వివరాలు తెలిసిన వారు చౌటుప్పల్ పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు.

## మల్లు లక్ష్మిపై దాడిని తీవ్రంగా ఖండించాలి

**ప్రజాపక్షం/కోదాడ:** ఎన్నికల కమిషన్ జ్ఞానేష్‌కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లో బుధవారం జరిగిన ర్యాలీ సందర్భంగా పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం మహిళ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి ని గోరంగా ఈడ్చుకు వెళ్లటం ఇలాంటి చర్యలు ప్రజలు ప్రజాతంత్ర వాదులు ఖండించాలని సిపిఎంజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ముల్కలపల్లి రాములు విజ్ఞప్తి చేశారు. బుధవారం కోదాడలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మేదరమెట్ల వెంకటేశ్వరరావు, ఎస్‌కె సైదా, జుట్టుకొండ బసవయ్య, కోటగిరి వెంకటనారాయణ, ఎం.ముత్యాలు పాల్గొన్నారు.

## సిల్క్ యార్న్ సంఘం అభివృద్ధికి కృషి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పోచంపల్లి వెంకటరమణ సిల్క్ యార్న్ సంఘం అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆ సంఘం అధ్యక్షులు చింతకింది రమేష్ అన్నారు. బుధవారం ఆయన అధ్యక్షతన జరిగిన సర్వ సభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు హాజరయ్యారు. నేత కార్మికుల సంక్షేమం కోసం పూర్తి సహకారం ఉంటుందన్నారు. ఏడి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అందరికి అందేల తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.



# నగల కోసమే వృద్ధురాలి హత్య...

### వీడిన వృద్ధురాలి హత్య మిస్టరీ
### నిందితుడిని అదుపులోకి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలింపు



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** చేసిన అప్పులు తీర్చుకోవడానికి వరుసకు అమ్మమ్మనే హత్య చేశాడు.చౌటుప్పల్ మండలం తుఫ్రాన్‌పేట గ్రామంలో ఈ నెల 27న ఓ వృద్ధురాలు అనుమానస్పదంగా మృతి చెందిందని పోలీసులు కేసు నమోదు చేశారు.వృద్ధురాలును గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేసినట్లు గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేయడంతో పాటు మృతదేహం పోస్ట్ మార్టం రిపోర్టులోను హత్య చేసినట్లు తెలడంతో పోలీసులు నిందితులను పట్టుకోవడం కోసం ప్రత్యేక బృందం ఏర్పాటు చేశారు.ఎట్టకేలకు వృద్ధురాలని దగ్గరి బంధువే హత్య చేశారని నిర్ధారించి వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.చౌటుప్పల్ సిఐ మన్మథకుమార్ తెలిపిన వివరాల ప్రకారం హత్యకు గురైన వృద్ధురాలి సొంత అన్న మనుమడు మంటిపల్లి రాజు(31) హత్య చేసినట్లు విచారణలో తెలిందని తెలిపారు.పాల వ్యాపారం చేస్తూ అప్పులు కావడంతో అప్పులు తీర్చడానికి అమ్మమ్మ దగ్గర ఉన్న బంగారంతో పాటు వెండి నగలను ఎత్తుకెళ్లాలని ఈ నెల 27 రాత్రి సమయంలో ఒంటరిగా ఉన్న వృద్ధురాలు మంటిపల్లి యాదమ్మ ఇంటికి వెళ్ళి ఆమె నిద్రిస్తున్న సమయంలో సుతిలి తాడుతో మెడకు బిగించి హత్య చేశాడు.ఆమె మెడలో ఉన్న గోలుసులతో పాటు ఇంట్లో ఉన్న వెండి నగలను దొంగిలించాడు.గ్రామస్తుల నుండి అనుమానం ఆధారంగా ఫోన్‌కాల్ డేటా,సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి హత్య చేసింది రాజు అని నిర్ధారించుకుని బుధవారం ఉదయం తుఫ్రాన్‌పేటలోని ఇంటి వద్ద అదుపులోకి తీసుకోని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.నిందితుడి నుండి 8తులాల బంగారు ఆభరణాలు,160 తులాల వెండి నగలు,సెల్‌ఫోన్,ప్యాషన్ ప్లస్ బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.డిఎస్పీ మధుసూదన్‌రెడ్డి పర్యవేక్షణలో రామన్నపేట ఎస్సై సతీస్,చౌటుప్పల్ ఎస్సై పి.రవీందర్,సిబ్బంది నర్సిరెడ్డి,సందీప్,బరద్వాజ్,ప్రవీణ్ లు కేసును చేధించడం జరిగిందని తెలిపారు.

# విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు



**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని బుధవారం దేవరకొండ సబ్ కలెక్టర్ తనిఖీ చేసి హాజరు, పరిశుభ్రతపై కఠిన ఆదేశాలను జారీ చేశారు. ఆసుపత్రిలో వైద్య సేవలు, పరిపాలనా తీరును సమీక్షించారు. ఈ తనిఖీలో భాగంగా సబ్ కలెక్టర్ అవుట్ పేషెంట్, ఎమర్జెన్సీ పేషెంట్ రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రిలోని వివిధ వార్డులను సందర్శించి, రోగులకు అందుతున్న వైద్యం చికిత్సలో నాణ్యత, పంపిణి చేస్తున్న పౌష్టికాహారంపై నేరుగా వారితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి సూపరిండెంట్‌కు సబ్ కలెక్టర్ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. వైద్యలందరూ విధులకు ఖచ్చితంగా సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని విధుల పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. ఆసుపత్రిలోని అన్ని వార్డుల్లో పారిశుద్ధ్యం, పరిశుభ్రత ప్రమాణాలను పకడ్బందీగా నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ డా. రవిప్రకాష్, డా. కృష్ణ తదితరులు ఉన్నారు.

## జిల్లా యువమోర్చా ఉపాధ్యక్షుడిగా మహేష్

### వలిగొండ మండల అధ్యక్షుడిగా మైసొల్ల చిన్న మచ్చగిరి

**ప్రజాపక్షం/వలిగొండ :** భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా యువమోర్చా కమిటీలో వలిగొండ మండలానికి చెందిన బుంగమట్ల మహేష్‌కు జిల్లా యువమోర్చా ఉపాధ్యక్షుడిగా, మైసొల్ల చిన్న మచ్చగిరికి వలిగొండ మండల యువమోర్చా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు జిల్లా యువమోర్చా అధ్యక్షుడు దయ్యాల కుమార్ నూతన నియామకాలను ప్రకటించారు.జిల్లా యువమోర్చా కమిటీలో వలిగొండ మండలానికి చెందిన బుంగమట్ల మహేష్కు కీలక బాధ్యతలు అప్పగించడంపై పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. అలాగే మండల యువమోర్చా అధ్యక్షుడిగా మైసొల్ల చిన్న మచ్చగిరిని నియమించారు.



## మోత్కూర్‌కు కోర్టు మంజూరు చేయాలని ఎమ్మెల్యే వినతి

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** హైదరాబాదులో సెక్రటేరియట్‌లో బుధవారం మోత్కూర్ మండలం కేంద్రంలో నూతన కోర్టు త్వరగా మంజూరు చేయాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు కోరారు. బుధవారం ఆయన తెలంగాణ రాష్ట్ర సెక్రెటరీ పి.పాపి రెడ్డికి మోత్కూర్ మండలం కేంద్రంలో నూతన కోర్టు త్వరగా మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.

## రిటైర్డ్ ఎంపిడిఓ మృతి

**ప్రజాపక్షం/అర్వపల్లి :** మండలంలోని అడివెంల గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎంపిడిఓ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పెరుమాళ్ళ వెంకటయ్య అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు ఆయన మృతదేహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీరిలో మాజీ జడ్‌పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు గుండగాని సోమేష్ గౌడ్, గ్రామ సర్పంచ్ కలకోట్ల శైలేందర్ ఉన్నారు.

## నెర్మటలో పోషణ మాసం

**ప్రజాపక్షం/చండూరు:** మండల పరిధిలోని నెర్మట అంగన్వాడీ సెంటర్‌లో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. గట్టుప్పల సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లు హాజరైన ఈ కార్యక్రమానికి అంగన్వాడీ సూపర్‌వైజర్ హాజరై మాట్లాడుతూ ప్రతి అంగన్వాడీ సెంటర్‌లో పిల్లలకు , బాలింతలకు , గర్భిణీలకు ప్రభుత్వం అందించే నాణ్యమైన పౌష్టికరమైన ఆహారాన్ని అందించాలన్నారు.



## వలిగొండ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అర్థ వార్షిక నివేదిక

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ వ్యవసాయ సహకార పరపతి సంఘం అర్థ వార్షిక సమావేశం చైర్మన్ గరిసె రవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రైతులకు ఇచ్చిన రుణాలు ఆదాయ వ్యయాలు బకాయి వివరాలు సకాలంలో రైతులకు ఎరువులు విత్తనాలు పంపిణీ పై వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే సహకార పరపతి సంఘం లక్ష్యమని ఎల్లవేళలా రైతులకు అందుబాటులో ఉండి మేలు జరిగే విధంగా సహకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, మాజీ ఎంపీపీ నూతిరమేష్ రాజు, సహకార సంఘం వైస్ చైర్మన్ జక్క జంగారెడ్డి, సహకార సంఘం డైరెక్టర్లు స్థానిక సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి, ఉప సర్పంచ్ మల్ల మాధవి, స్థానిక నాయకులు రైతులు పాల్గొన్నారు.

## ఆర్ఐ నర్సయ్యకు మూడు పతకాలు



**ప్రజాపక్షం/రామన్నపేట:** తెలంగాణ పోలీస్ అకాడమీలో సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో నిర్వహించిన 5వ తెలంగాణ స్టేట్ పోలీస్ స్పోరట్స్ మీట్లో 8వ బెటాలియన్కు చెందిన రిజర్వ్ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ) నోముల నర్సయ్య విశేష ప్రతిభ కనబరిచారు. టెన్నిస్ క్రీడలో 50 సంవత్సరాల పైబడిన విభాగంలో డబుల్స్లో బంగారు పతకం, సింగిల్స్లో రజత పతకం, అలాగే 40 సంవత్సరాల పైబడిన విభాగంలో డబుల్స్లో వెండి పతకం సాధించి సత్తా చాటారు. మొత్తం మూడు పతకాలు సాధించడం ద్వారా 8వ బెటాలియన్కు నర్సయ్య ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా 8వ బెటాలియన్ కమాండెంట్ డి.శివప్రసాద్ రెడ్డి నోముల నర్సయ్యను హృదయపూర్వకంగా అభినందించారు. కాగా, మూడు పతకాలు సాధించిన నోముల నర్సయ్య యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, నీర్నెముల గ్రామానికి చెందినవారు కావడం విశేషం.

## ప్రకృతి పరిరక్షణకు పచ్చని బాట




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) నల్లగొండ డీఎం సువీన్ కుమార్ అన్నారు.పచ్చదనం పెంపొందించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు.స్వచ్ఛతా హి సేవా(ఎస్‌హెచ్ఎస్)2026లో భాగంగా బుధవారం భారత ఆహార సంస్థ నల్లగొండ డివిజనల్ కార్యాలయం ఆధ్వర్యంలో ఏక్ పెడ్ మా కే నామ్' కార్యక్రమాన్ని నిర్వహించారు.ఏజీఎం (క్యూసీ) డాక్టర్ రాఘువేంద్ర సింగ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో మొక్కల పెంపకం ఎంతో కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధికారులు విద్యాసాగర్,కె.కృష్ణమూర్తి, ప్రకాశ, రత్న స్వప్న, రవి కుమార్,ఏడుకొండలు,రాము,ఫరీద్,బాబీ నాయక్,సతీష్ రెడ్డి, రమేష్, క్రాంతి, హిమబిందు, రమ్యపాల్గొన్నారు.

## బస్సు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు



**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండల పరిధిలోని కేర్చుపల్లి గ్రామానికి చెందిన మద్దెల వెంకటేశం 65 సంవత్సరాలు ఆర్టీసి బస్సు ఢీకొని తీవ్ర గాయాలు అయ్యాయి 108 వలిగొండ అంబులెన్స్‌లో చికిత్స చేస్తూ భువనగిరి జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించారు.